## ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రికెటర్ల ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, సెప్టెంబర్ 10 : చిన్నప్పటి నుంచే క్రీడల్లో పాల్గొనాలని, తద్వారా ఉత్తమ క్రీడాకారులుగా ఎదగవచ్చని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. మంగళవారం పరిగిలో 68వ ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల క్రికెటర్ల సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పరిగి ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలోనూ ఆడిన వారు ఉన్నారని గుర్తు చేశారు. పరిగి పట్టణం పలు రాష్ట్ర, అంతర్రాష్ట్ర పోటీలకు వేదికగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా రెండు రోజులుగా జరిగిన సెలెక్షన్స్‌లో 150 మంది విద్యార్థులు పాల్గొనగా 32 మంది ఎంపికయ్యారు. వారిని మున్సిపల్ చైర్మన్ అశోక్ అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, కౌన్సిలర్ ఎదిరె కృష్ణ, నాయకులు శ్రీనివాస్, శ్రీశైలం, ఎస్‌జీఎఫ్ జోనల్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బస్సుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు ..

పరిగి, సెప్టెంబర్ 10 : ఆర్టీసీ బస్సులు సమయానికి రావడం లేదని పేర్కొంటూ విద్యార్థులు మంగళవారం ఉదయం పరిగి మండలం గడిసింగాపూర్‌లో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ధర్నా చేశారు. విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. బస్సులు సమయానికి రాకపోవడంతో చదువుపై ధ్యాస పెట్టలేకపోతున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. సమయానుకూలంగా బస్సులు నడిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనతో ట్రాఫిక్‌లో చిక్కుకున్న ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి విద్యార్థుల సమస్యపై ఆరా తీశారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

## విద్యార్థులకు న్యాక్ పరీక్ష..

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 10 : ప్రభుత్వ పాఠశాలల్లో 3,6,9వ చదివే విద్యార్థుల్లో సామర్థ్యాలను అంచనా వేయడానికి ప్రతి మూడేళ్లకు కేంద్రం నిర్వహించే జాతీయ సాధన సర్వే (న్యాక్) పరీక్షను మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిం చారు. విద్యార్థులకు పంపిణీ చేసిన ప్రశ్నాపత్రం ఆధారంగా జవాబులు రాశారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు పరీక్షను పర్యవేక్షించారు.

## పోల్కంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

పరిగి, సెప్టెంబర్ 10 : పరిగి మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో మంగళవారం వికారాబాద్ మహావీర్ జనరల్ హాస్పిటల్ సౌజన్యంతో బి.జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వీరేశం, సీనియర్ నాయకులు మల్లేశం, మోహన్‌రెడ్డి, కేశవులు, పృథ్వీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 10 : దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొడంగల్ సబ్ యూనిట్ ఆఫీసర్ ఫకీరప్ప తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బొట్లవానితండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కీటక జనిత వ్యాధులు రాకుండా దోమల నివారణకు ఆల్ఫా సైపామెథ్రీన్ మందును అన్ని తరగతి గదులు, డార్మెట్రీలు, మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణలో పిచికారీ చేయించారు. అనంతరం ఫకీరప్ప మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని, అవి పుట్టకుండా కుట్టకుండా చూడాలని సూచించారు. దోమకాటు పాముకాటు కంటే ప్రమాదకరమైందని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పకీరప్ప విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం విక్రంసింగ్ రాథోడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఐలమ్మ స్ఫూర్తి ఆదర్శనీయం

### వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన నాయకులు, ప్రజాప్రతినిధులు

పరిగి: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

తాండూరు: ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, రజక సంఘం ప్రతినిధులు

పరిగి, సెప్టెంబర్ 10 : పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం పరిగిలోని ఆమె విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె పోరాట స్ఫూర్తిని వారు కొనియాడారు. ఐలమ్మకు నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, రజక సంఘం నాయకులు పెద్దలాల్ ఆంజనేయులు, రాములు, నర్సింహులు, శేఖర్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

**తాండూరు:** తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, రజకసంఘం ప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యోగ ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, రజక సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటం చేసిందని పేర్కొన్నారు. భూమికోసం, భుక్తికోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పాలికేక చాకలి ఐలమ్మను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

**ధారూరు:** మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, అంజయ్య, మహేశ్, రవికుమార్, శశాంక్, సాయికుమార్, అశోక్, సంతోష్, శివకుమార్, తదితరులు ఉన్నారు.

**కులకచర్ల:** కులకచర్ల మండల రజక సంఘం అధ్యక్షుడు టీ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, జిల్లా రైస్ మిల్లర్ల అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి బొలుసాని శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ పర మటి అంజిలయ్యగౌడ్, బీజేపీ జిల్లా నాయకుడు అంజిలయ్య, మాజీ ఎంపీటీసీ చెలిమెళ్ల ఆనందం, బొంరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంజిలయ్య, నాయకులు జోగు వెంకటయ్యగౌడ్, గాదె మహిపాల్, చెలిమిళ్ల చంద్రలింగం, గుండుమల్ల నర్సింహులు, జలీల్, ఘనాపూర్ రాంచంద్రయ్య, డైరెక్టర్ కొండయ్య, నాగని వెంకట్‌రాములు, రజక సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, కార్య దర్శులు గోపి, శ్రీనివాస్, భీమయ్య, రాజు, గోపి, రాములు, మహి పాల్, హన్మంతు, ఆంజనేయులు, బాలరాజు, మహిపాల్ పాల్గొన్నారు.

**పెద్దేముల్:** వీరవనిత ఐలమ్మ పోరాటం వెలకట్టలేనిదని మంబాపూర్ మాజీ ఎంపీటీసీ యాలాటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, రాజు, చంద్రయ్య , నాగేశ్, ఏసురత్నం పాల్గొన్నారు.

పెద్దేముల్: పంచాయతీ కార్యాలయ ఆవరణలో..

## పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక ..

అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్‌లను సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

కులకచర్ల, సెప్టెంబర్ 10 : మండల పీఆర్టీయూ అధ్యక్షుడిగా వల్లూరి రాఘవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బస్వరాజ్, గౌరవ అధ్యక్షుడిగా నర్సింహులు ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కులకచర్ల మండల పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముందుగా పీఆర్టీయూ మండల నాయకులు, జిల్లా, రాష్ట్ర నాయకులు సమావేశానికి హాజరై సమావేశంలో పీఆర్టీయూ సాధించిన విజయాలను వివరించారు. పీఆర్టీయూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వాలకు అనుసంధానంగా ఉంటూ ఉపాధ్యాయుల సమస్యలను నేరుగా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను సానుకూలంగా పరిష్కరించే విధంగా కృషిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను, నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు భరత్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు రవికుమార్, ఆనందం, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు పరంధాములు, హన్మంతు ముదిరాజ్, పీఆర్టీయూ మాజీ మండల అధ్యక్షుడు గుడాల వెంకటేశ్, పీఆర్టీయూ నాయకులు నర్సింహులు, సతీశ్‌కుమార్, రాకేశ్, పెంటయ్య, వెంకటయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా బీటీ రోడ్డు పనులు

పూడూరు, సెప్టెంబర్ 10: కంకల్ గ్రామంలోని బీటీ రోడ్డుపై గుంతలతో పాటు బురదను తొలగించి తాత్కాలికంగా రోడ్డుపై కంకర వేసి గుంతలను పూడ్చారు. సోమవారం నాడు పూడూరు మండలం కంకల్ గ్రామంలోని బీటి రోడ్డుపై వర్షాలకు బురదమయంగా మారినా, ఎవరూ పట్టించు కోవడంలేదని బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో వరి నాట్లువేసి నిరసన తెలి పిన విషయం తెలిసిందే. ఈ వార్త పలు పత్రికల్లో రావడంతో కంకల్ గ్రామ పరిధిలో ఉన్న ఓ ప్రైవేట్ కంపెనీ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మంగళవారం తాత్కాలికంగా రోడ్డు పనులు చేపట్టారు. దీంతో గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ పూర్తిగా దెబ్బతిన్న రోడ్డుపై కంకరవేసి చదును చేసి ప్రమాదాలు జరగకుండా చూసిన కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలు ఏవి నేరవెర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతి నిధులు వెంటనే స్పందించి ఆర్‌ఆండ్‌బీ రోడ్డు నిర్మించి ఆర్టీసీ బస్సులు వచ్చేలా చూడాలని స్థానికులు కోరారు.

## రికవరీ చేసిన ఫోన్లు బాధితులకు అందజేత

పరిగి, సెప్టెంబర్ 10: ఇటీవల పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పరిగి పోలీసులు సీఐఈఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశారు. పరిగి ప్రాంతానికి చెందిన యు.అనిల్, పి.వెంకటయ్య, రెడ్యా నాయక్, గణేశ్ తమ ఫోన్‌లు పోయినట్లు కొన్ని రోజుల క్రితం పరిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు సీఐఈఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి మంగళవారం వాటిని స్థానిక ఎస్ఐ సంతోష్‌కుమార్ ఫోన్ల యజమానులకు అందజేశారు.

## గ్రామాల్లో పర్యటించిన 'కడా' ప్రత్యేకాధికారి

కాకరవాణి ప్రాజెక్టును పరిశీలిస్తున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 10 : మండలంలోని బొంరాస్‌పేట, తుంకిమెట్ల, ఏర్పుమళ్ల గ్రామాల్లో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. బొంరాస్‌పేట, చౌదర్‌పల్లి, బురాన్‌పూర్ గ్రామాల్లోని పాఠశాలలకు అదనపు తరగతి గదులు, బాపల్లితండా, చౌదర్‌పల్లి, బురాన్‌పూర్ గ్రామాలకు అంగన్‌వాడీ భవనాలు మంజూరయ్యాయి. వీటిని నిర్మించడానికి అనువైన ప్రదేశాలను ఆయన పాఠశాలల్లో పరిశీలించారు. అనంతరం ఏర్పుమళ్ల గ్రామానికి సమీపంలో ఉన్న కాకరవాణి ప్రాజెక్టును వెంకట్‌రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టు ప్రస్తుతం అలుగు పారుతుండడంతో ఎన్ని ఎకరాల ఆయకట్టు సాగవుతుందనే విషయాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పార్టీ నాయకులు వెంకట్రాములుగౌడ్, రాంచంద్రారెడ్డి, రాజేశ్‌రెడ్డి, మల్లేష్ ఉన్నారు

వికారాబాద్, సెప్టెంబర్ 10 : మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మంగళవారం వికారాబాద్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి లోకల్ బాడీ ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వెయ్యి మంది టార్గెట్‌గా పెట్టుకొని సభ్యత్వం చేయించాలని సూచించారు కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు శ్రీకాంత్, సతీష్, రాజేందర్‌రెడ్డి, వడ్లనందు, వివేకానందారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శిరీష పాల్గొన్నారు.

### మహిళా కండక్టర్‌పై దాడి

## నిందితుడిపై చర్యలు తీసుకోవాలి

ధారూరు, సెప్టెంబరు 10: మహిళా కండక్టర్ పై దాడి చేసిన ఘటన ధారూరు పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. మంగళవారం పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ..... వికారాబాద్ డిపోకు చెందిన కండక్టర్ సునీత, సోమవారం సాయంత్రం వికారాబాద్ నుంచి తాండూరు వెళ్తున్న క్రమంలో ఓ వ్యక్తి వికారాబాద్‌లో బస్సు ఎక్కి తాండూరుకు టికెట్ తీసుకున్నాడు. ధారూరుకు రాగానే డబ్బులు కావాలని, అడగగా తాండూరుకు వెళ్లిన తర్వాత ఇస్తానని తెలపగా తనకు ఇప్పుడే కావాలని డిమాండ్ చేశాడు. దుర్భషలాడడంతో పాటు కండక్టర్ చెంప పై కొట్టి వెళ్లిపోయాడని, ఆ వ్యక్తి ధారూరు స్టేషన్ కు చెందిన బాలుగా గుర్తించినట్లు బాధితురాలు తెలిపారు. నిందితుడిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, సెప్టెంబర్ 10 : వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ సబ్జెక్టులో బోధించడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ గీతా లక్ష్మీ పట్నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తికల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులకు సంబంధించిన సబ్జెక్టు పీజీలో 55% ఓబీసీలకు, ఎస్సీ ,ఎస్టీలకు 50% మార్కులు ఉం డాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పీహెచ్‌డీ, నెట్, సెట్ కలవారికి, బోధన అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు.దరఖాస్తులను వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 12-09-2024 వరకు ఇవ్వగలరని కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు:7702328240,8341891845లను సంప్రదించాలన్నారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT : AT : LB NAGAR
I.A.NO. 662 OF 2024
IN
I.A.NO. 268 OF 2023
IN
I.A.NO. 1044 OF 2022
IN
L.G.O.P: 780 OF 2016

Between:
M.Sathayanarayana Murthy ...Petitioner/Plaintiff
AND
Nandini Builders and Developers, Rep. by its Partners ...Defendant/Respondents
To
1. K.Rama Devi, W/o. K.Krishna Reddy, Aged 44 years, Occ: Business.
2. Rajeshekar Reddy, S/o. K.Krishna Reddy, Aged 24 Years, Occ: Business.

Please take notice that above name Applicant has filed I.A.NO. 662 OF 2024 in I.A.NO. 268 OF 2023 in I.A.NO. 1044 OF 2022 in L.G.O.P: 780 of 2016 Old (L.G.C.No. 32 of 2013) before the Hon'ble IV Additional District and Sessions Judge Court, Ranga Reddy at L.B.Nagar for recovery of vacant possession of the land bearing Sy.No. 197/1/A, Adm Ac: 0-35 gts., situated at Shankerpally Village and Mandal, R.R. District has been transferred from Special Court Under AP Land Grabbing (P) AT BRKR BHAVAN, Hyderabad to the above Hon'ble Court and is same is posted to 30-09-2024 for your appearance, as such you may appear either in person or through your Advocate on 30-09-2024 at 10.30 am at the above mentioned Court, falling which the matter will be decided on merit.
(By order of the Honourable Court)
**N.V.SUMANTH,** Advocate
6-3-533-535, Villa No. 7, PavaniVillas, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-82, **9989019530.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16 K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640258899 / 9640468899.
NT-331758-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఒక షాపులో కల్తీకల్లు అని నిర్ధారించిన అధికారులు

వికారాబాద్, సెప్టెంబర్ 10 : వికారాబాద్ మండలంలోని 22 కల్లు షాపుల నమూనాలను ల్యాబ్‌కు పంపగా ఒక షాపులోనిది కల్తీకల్లు అని నిర్ధారణ జరిగినట్లు వికారాబాద్ ఎక్సైజ్ సీఐ రాఘవీణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం కల్తీ కల్లు తాగి మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించారు. మండలంలోని ఆయా షాపుల్లోని కల్లు నమూనాలను జిల్లా ఎక్సైజ్ అధికారులు ల్యాబ్‌కు పంపినట్లు గుర్తు చేశారు. ల్యాబ్ రిపోర్టులు మంగళవారం వచ్చాయని తెలిపారు. అందులో గంగారం 6 నంబర్ దుకాణంలో కల్తీ కల్లు అని తేలిందన్నారు. లైసెన్సు రద్దు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## నాటుసారా పట్టివేత... బైండోవర్

పెద్దేముల్, సెప్టెంబర్ 10 : మండల పరిధిలోని నెల్లిగడ్డతండా గ్రామానికి చెందిన ఎం. శ్రీనివాస్, రమేశ్ నెల్లిగడ్డతండా నుంచి జయరాం తండా (ఇందూరు) అక్రమంగా ద్విచక్రవాహనంపైన ఎనిమిది లీటర్ల నాటుసారాను విక్రయిస్తుండగా ఎక్సైజ్ ఎస్ఐ రవికుమార్, సిబ్బంది భీమయ్య, మహేశ్‌తో కలిసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. అనంతరం అందులో శ్రీనివాస్‌ను తహసీల్దార్ కిషన్ ముందు బైండోవర్ చేశారు. ఇదిలా ఉండగా గతంలో రమేశ్‌ను రెండు లీటర్ల నాటుసారా కేసులో పట్టుబడగా 28/06/ 2024 నాడు నోటీసు ఇచ్చి బైండోవర్ చేశారు. రమేశ్ రెండోసారి కూడా పట్టుబడడంతో రూ.2 లక్షల బ్రీచ్ నోటీసును జారీ చేసి 15 రోజులు డబ్బులు కట్టడానికి అవకాశం ఇచ్చారు. డబ్బుకట్టని యెడల సంవత్సరం జైలు శిక్షకు పంపడం జరుగుతుందని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

నాటుసారాను తయారుచేసినా.. అమ్మి నా.. రవాణా చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పెద్దేముల్ తహసీల్దార్ కె.కిషన్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పీబీ శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్,రాజేందర్,సుల్తాన్ ఉన్నారు.

## గడ్డిమందు తాగి మహిళ మృతి

ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న మృతురాలి బంధువులు

దోమ/ పరిగి సెప్టెంబర్ 10: గడ్డిమందు తాగి మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని దిర్సంపల్లి అనుబంధ గ్రామమైన అనంతరెడ్డిపల్లి గ్రామం లో చోటుచేసుకున్నది. ఎస్సై ఆనంద్ కుమార్, మృతురాలి భర్త భరత్‌సింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సుశీల ఈ నెల ఆరవ తేదీన మధ్యాహ్నం గడ్డి మందు తాగగా వికారాబాద్ మిషనరీ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందిస్తుండగా అక్కడి వైద్యు లు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ దవాఖానకు రెఫర్ చేయగా అక్కడ వైద్యం అందిస్తుండగా సోమవారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఈ విషయమై మృతురాలి భర్త భరతసింహారెడ్డి మంగళవారం దోమ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన భార్య మరణానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్‌కుమార్ తెలిపారు.ఇదిలావుండగా దోమ ఎస్ఐ దరఖాస్తు తీసుకోకుండా, శవానికి పోస్టు మార్టం చేయించ కుండా ఆలస్యం చేస్తున్నారని పేర్కొం టూ పరిగిలో మృతురాలి బంధువులు ఆందోళన చేశారు. పోస్టు మార్టం నిమిత్తం సుశీల మృతదేహాన్ని పరిగి ఆసుపత్రికి తీసుకు వచ్చారు. ఎస్ఐ,రైటర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ అక్కడికి చేరుకొని వారిని సముదాయించ డంతో ఆందోళన విరమించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962